# సృష్టికర్త

అనంతసృష్టికర్త అద్భుత శిల్పి,
అపురూప చిత్రకారుడు
పచ్చని పచ్చిక బయళ్ళు,
వెచ్చని నీరెండలు తెల తెల్లని
వెన్నెల జిలుగులు నల్లని
మేఘ మాలికలు తటిల్లతలు
జిలిబిలి జాబిలీ వెండి వెలుగులు
పరిమళభరితపుష్పములు,
వివిధఫలముల వర్ణములు
విధాత హస్తపు కుంచెలద్దిన
చిత్ర విచిత్ర వర్ణములు.

నీలిసాగర తరంగ నురుగుల,,
సెలఏటి  అలల తెల్లని  వర్ణములు
సరసిజభవుని అద్భుత చిత్రకళా
నైపుణ్యాల సోయగాలు,
వైవిధ్య మానవరూపాలు
క్రిమికీటకాదులు,
సమస్త జంతు జాలాలు పశు పక్ష్యాదులు
సర్వకళా, విద్యా విజ్ఞ్యాన   ప్రదాయిని
వీణాపాణి వాగ్దేవీ   సహిత సృష్టికర్త
శిల్పకళా వైచిత్ర్యాలు.
విరించిని మించు
మేటి శిల్పకళాచతు  రులు
చిత్రకళా నిపుణులు లేరు లేరు
వేరెవరు కారు.

- కామేశ్వరి భమిడిపాటి